# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 335, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -08 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## పెట్రోల్, డీజిల్ పై పెరిగిన ఎక్సైజ్ ట్యాక్స్... ! ధరల పెంపుపై కేంద్రం క్లారిటీ..!



న్యూఢిల్లీ : కేంద్రం మరోసారి పెట్రోలు, డీజిల్ ధరల్లో మార్పులు చేసింది. డీజిల్ ధరల్ని సవరించాలని ఇవాళ నిర్ణయించింది. గతేడాది వరుస ఎన్నికల నేపథ్యంలో పెట్రో ధరల మార్పుల్ని పక్కన పెట్టేసిన కేంద్రం.. ఇప్పుడు హఠాత్తుగా వాటిని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అంతే కాదు ఈ అర్ధరాత్రి నుంచే కొత్త ధరల్ని అమల్లోకి తీసుకురాబోతోంది. ఈ మేరకు నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. దీంతో ప్రధాన నగరాల్లో వాహనదారులు పెట్రోల్ బంక్ లకు క్యూ కడుతున్నారు. దేశవ్యాప్తంగా అన్ని నగరాల్లో ప్రస్తుతం ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రెండు రూపాయల చొప్పున పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా..2లో

## 14 దేశాలకు వీసాలు ఆపేసిన సౌదీ అరేబియా.. జాబితాలో ఇండియా, పాకిస్థాన్



- హజ్ యాత్రకు సమయం దగ్గర
- పడుతున్న తరుణంలో సౌదీ కీలక నిర్ణయం
- గత హజ్ సందర్భంగా 1,200కు పైగా మృతి
- రిజిస్టర్ కాని యాత్రికుల వల్ల తీవ్ర రద్దీ

న్యూఢిల్లీ : హజ్ యాత్రకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో సౌదీ అరేబియా కీలక నిర్ణయం తీసుకుంది. 14 దేశాల పౌరులకు వీసాల జారీని తాత్కాలికంగా నిలిపివేసింది. ఉమ్రా, బిజినెస్, కుటుంబ సందర్శన మిగతా..2లో

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం : టీజీ మంత్రి శ్రీధర్ బాబు



- భవిష్యత్తు మొత్తం 'ఏఐ'దే అన్న శ్రీధర్ బాబు
- సింగపూర్ కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ
- సింగపూర్ తో కలిసి పనిచేసేందుకు సిద్ధమని వ్యాఖ్య

హైదరాబాద్ : భవిష్యత్తు మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. సింగపూర్ కాన్సులేట్ మిగతా..2లో

# బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారు

## యువతకు ఉద్యోగాలు ఇవ్వండి: రాహుల్ గాంధీ

2లో

**యువత కోసం నిలదీసిన రాహుల్**

- ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ
- బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత
- తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్ గాంధీ
- ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి



న్యూఢిల్లీ : బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మిగతా..2లో

## అరకు అద్భుతమైన ప్రాంతం... దీన్ని సరిగా ఉపయోగించుకోవాలి



- అల్లూరి జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన
- డుంబ్రిగూడలో అడవితల్లి బాటు కార్యక్రమం
- అడవితల్లిని నమ్ముకుంటే అన్నం పెడుతుందని వెల్లడి

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అరకు అభివృద్ధికి నడుం బిగించారు. పవన్ ఇవాళ అల్లూరి జిల్లా డుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడవి తల్లిని నమ్ముకుంటే అన్నం పెడుతుందని, నీడనిస్తుందని అన్నారు. అరకు ఒక అద్భుతమైన ప్రాంతమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మిగతా..2లో

## 7 అడుగుల కండక్టర్?కు సీఎం రేవంత్ రెడ్డి బంపరాఫర్.. అధికారులకు కీలక ఆదేశాలు జారీ!



హైదరాబాద్, ఏప్రిల్ 7: ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి మిగతా..2లో

## సుప్రీంకోర్టు తీర్పును ఏ మాత్రం అంగీకరించను..

## టీచర్లకు మమత మద్దతు



పశ్చిమ బెంగాల్‌లో 25,000 టీచర్ల నియామకాన్ని రద్దు చేస్తూ ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. దీంతో వాళ్లంతా రోడ్డున పడ్డారు.సుప్రీం ధర్మాసనం తీర్పుపై ఉపాధ్యాయులు కన్నీరు మున్నీరుగా విలపించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజాగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. తనను జైల్లో పెట్టినా పర్వాలేదు.. ఎట్టి పరిస్థితుల్లో సుప్రీంకోర్టు తీర్పును అంగీకరించబోనని తేల్చి చెప్పారు.

## ఆ రాష్ట్రాలపై బీజేపీ గురి..

# రంగంలోకి అమిత్ షా

న్యూఢిల్లీ: ఇప్పుడు బీజేపీ దృష్టి బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడులపైనే ఉంది. ఈ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఈ రాష్ట్రాల్లో ఎన్నికల సన్నాహాలను పటిష్టం చేయడానికి, కార్యకర్తలను సమాయత్తం చేయడానికి, స్థానిక నాయకులతో సమన్వయం కుదుర్చుకునేందుకు పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందుకోసం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతి నెలా రెండు రోజుల పాటు ఈ మూడు రాష్ట్రాల్లో పర్యటనలు చేపట్టనున్నారు. ఈ పర్యటనలు ఈ ఏడాది మిగతా..2లో



వివరాలు 2లో..

## ముఖ్యంగా ఈ మూడు తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు: సీఎం చంద్రబాబు

- వైద్యం, ఆరోగ్యంపై సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్
- చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ తప్పనిసరి అని వెల్లడి
- ప్రజలు ప్రతి రోజు అరగంట వ్యాయామం చేయాలని సూచన
- వీలైతే ప్రాణాయామం కూడా చేయాలని పిలుపు

అమరావతి : వైద్యం, ఆరోగ్యం, ఆహారం అంశంపై సీఎం చంద్రబాబు నేడు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక వ్యాధులు మన ఆహారపు అలవాట్ల కారణంగానే వస్తుంటాయని వెల్లడించారు.

వివరాలు 2లో..




# మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు... మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా..

## మంగళగిరిలో పోటీ చేయాలనే నిర్ణయమే నా జీవితాన్ని మార్చింది

- మంగళగిరిలో మన ఇల్లు- మన లోకేశ్ కార్యక్రమం
- పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేశ్
- ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన మంత్రి
- ఇచ్చిన మాట ప్రకారం 3 వేల మందికి బట్టలు పెట్టి మరో అయిదు రోజులపాటు నిలబడి పట్టాలు ఇస్తున్నానని, ఇది ప్రజల మీద తనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని లోకేశ్




అమరావతి : మంగళగిరిని దేశంలోనే అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని, నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రజల సహకారం అవసరమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'మన ఇల్లు – మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా మిగతా..2లో

## బీజేపీని 8 స్థానాల్లో గెలిపిస్తే కేంద్ర బడ్జెట్‌లో ఇచ్చిన నిధులు సున్నా



- బీజేపీ నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని నిలదీత
- మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వలేదని ఆరోపణ
- మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదన్న టీపీసీసీ చీఫ్

## అమరావతి కేంద్రం గుడ్ న్యూస్, రూ.4285 కోట్ల నిధులు విడుదల

2లో





జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
మంగళవారం - 08 - ఏప్రిల్ - 2025

## పెట్రోల్, డీజిల్ పై పెరిగిన ఎక్సైజ్ ట్యాక్స్... !
# ధరల పెంపుపై కేంద్రం క్లారిటీ..!

మొదటి పేజి తరువాయి

ఎక్సైజ్ ట్యాక్స్ పేరుతో ఇలా లీటరుకు రూ.2 చొప్పున పెంచింది. ఇప్పటికే రాష్ట్రాలు పెట్రోల్, డీజిల్ ను జీఎస్టీలోకి తీసుకురాకుండా పాత వ్యాట్ రేట్లను అమలు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం ఎక్సైజ్ ట్యాక్స్ పేరుతో మరో రెండు రూపాయల్ని పెంచడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్రం నిర్ణయంతో పెట్రోల్ పై ఎక్సైజ్ డ్యూటీ 13 రూపాయలకు చేరుకుంది. అలాగే డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీ కాస్తా 10 రూపాయలకు చేరుకుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తక్కువగానే ఉన్నాయి. అయినా ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయం ఎందుకన్న చర్చ జరుగుతోంది. అయితే రిటైల్ ధరలపై దీని ప్రభావం ఉండబోదని కేంద్రం తెలిపింది. మరోవైపు పెట్రో ధరల పెంపుపై కేంద్రం వెంటనే క్లారిటీ ఇచ్చింది. ప్రజలపై పెట్రోల్ ధరల పెంపు భారం ఉండదని పెట్రోలియం మంత్రిత్వశాఖ తెలిపింది. పెరిగిన 2 రూపాయల ఎక్సైజ్ సుంకాన్ని ఆయిల్ కంపెనీలే భరిస్తాయని వెల్లడించింది. కాబట్టి పెట్రోల్ ధరల్లో ఎలాంటి మార్పు ఉండబోదని తెలిపింది.

## 14 దేశాలకు వీసాలు ఆపేసిన సౌదీ అరేబియా..
# జాబితాలో ఇండియా, పాకిస్థాన్

మొదటి పేజి తరువాయి

తదితర కేటగిరీ వీసాలపై ఈ నిషేధం ఉంటుంది. సరైన రిజిస్ట్రేషన్ లేకుండా హజ్ యాత్రకు వస్తున్న వారిని నిలువరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు సౌదీ అధికారులు తెలిపారు. గత ఏడాది హజ్ సమయంలో రిజిస్టర్ కాని యాత్రికుల వల్ల తొక్కిసలాట చోటుచేసుకుంది. గత ఏడాది హజ్ యాత్రలో పాల్గొన్నవారిలో 12 వందలకు పైగా యాత్రికులు వివిధ కారణాలతో మృతి చెందారు. రిజిస్టర్ కాని యాత్రికుల వల్ల హజ్ లో తీవ్రమైన రద్దీ ఏర్పడిందని సౌదీ అధికారులు భావిస్తున్నారు. ఇలాంటి ఘటన మరోసారి పునరావృతం కాకుండా ఉండేందుకు సౌదీ పాలకుడు ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఈ నిర్ణయం తీసుకున్నారు. వివిధ వీసాల జారీని తాత్కాలికంగా నిలిపివేశారు. వేశావీసా నిబంధనలను కూడా మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. అయితే దౌత్య, నివాస ఆవాసితులు, హజ్ యాత్ర కోసం ప్రత్యేకంగా నమోదైన యాత్రికులకు ఈ నిషేధం వర్తించదు. సౌదీ వీసాలు ఆపేసిన దేశాల జాబితాలో భారత్ తో పాటు పాకిస్థాన్ కూడా ఉండటం గమనార్హం.

సౌదీ ప్రభుత్వం వీసాలు నిరాకరించిన దేశాలు:

ఇండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండొనేషియా, అల్జీరియా, జోర్డాన్, ఇరాక్, నైజీరియా, మొరాకో, సూడాన్, ట్యునీషియా, యెమెన్.

# అరకు అద్భుతమైన ప్రాంతం...
# దీన్ని సరిగా ఉపయోగించుకోవాలి

మొదటి పేజి తరువాయి

గిరిజన ప్రజల జీవనశైలిని మెరుగుపరచాలని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి నిధులు కావాలు కాలని కోరితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి రూ.49 కోట్లు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రహదారులకు రూ.92 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేసిందని పవన్ కళ్యాణ్ తెలిపారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయని హామీ ఇచ్చారు. పవన్ తన పర్యటనలో భాగంగా పెదపాడు గ్రామంలో గిరిజనులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## ఎమర్జింగ్ టెక్నాలజీస్ హబ్
## గా తెలంగాణను తీర్చిదిద్దుతాం: టీజీ మంత్రి శ్రీధర్ బాబు

మొదటి పేజి తరువాయి

జనరల్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు ఈరోజు శ్రీధర్ బాబును సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారికి శ్రీధర్ బాబు వివరించారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు తెలంగాణను హబ్ గా మారుస్తున్నామని చెప్పారు. ఏఐ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలను నెలకొల్పుతున్నామని చెప్పారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీతో పాటు ఇతర రంగాల్లో 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... కరీంనగర్, వరంగల్ లాంటి నగరాలకు కూడా విస్తరిస్తున్నామని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్, టెక్నాలజీ రంగాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## 7 అడుగుల కండక్టర్?కు సీఎం రేవంత్ రెడ్డి బంపరాఫర్..
# అధికారులకు కీలక ఆదేశాలు జారీ!

మొదటి పేజి తరువాయి

పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన , వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు. కాగా హైదరాబాద్ చాంద్రాయణగుట్ట షాహీనగర్‌లో నివాసం ఉంటున్న అమీన్ అహ్మద్ అన్సారీ తండ్రి కాచిగూడ డిపోలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించేవారు. అయితే ఆయన అనారోగ్యంతో 2021లో మరణించారు. దీంతో కారుణ్య నియామకం కింద ఆయన కుమారుడు అమీన్ అహ్మద్ అన్సారీ అప్పటికే ఇంటర్ పూర్తి చేసి ఉండటంతో సర్కార్ అతడికి మెహిదీపట్నం డిపోలో కండక్టర్‌గా ఉద్యోగం ఇచ్చింది. అయితే సుమారు ఏడడుగుల పొడవున్న అమీన్ అహ్మద్ అన్సారీకి బస్సులో విధులు నిర్వర్తించడం సవాల్‌గా మారింది. ఎత్తు కారణంగా బస్సుల్లో రోజూ విధులు నిర్వహించడం కష్టంగా మారింది. ఈ క్రమంలో అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం గమనార్హం.

# సుప్రీంకోర్టు తీర్పును
# ఏ మాత్రం అంగీకరించను..



మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఉపాధ్యాయులకు మమత మద్దతు ప్రకటించారు. దు:ఖంతో హృదయం రాయిలా మారిపోయిందని వ్యాఖ్యానించారు. ఇలా మాట్లాడుతున్నందుకు తనను జైల్లో పెట్టొచ్చన్నారు. తాను బతికున్నంత వరకు ఎవరూ ఉద్యోగం కోల్పోరని హామీ ఇచ్చారు. అర్హులైన ఉపాధ్యాయులకు ఎలాంటి భయం అక్కర్లేదని.. వారి ఉద్యోగా లను కాపాడే బాధ్యత తనదేనని మమత ప్రతిజ్ఞ చేశారు. తనను ఎవరైనా సవాల్ చేస్తే.. వాళ్లకు ఎలా సమాధానం చెప్పాలో తనకు బాగా తెలుసన్నారు. ఇది 'నా నిబద్ధత' అన్నారు. ఎవరూ అధైర్య పడొద్దని.. అర్హులైన ఉపాధ్యాయుల ఉద్యోగాలు ఎక్కడికి పోవన్నారు. గత వారం సుప్రీంకోర్టులో మమతా బెనర్జీ ప్రభుత్వానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. 25,000 మంది ఉపాధ్యాయ నియామకాలను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టింది. స్కూల్ సర్వీస్ కమిషన్ కింద 25,000 మంది ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది నియామకాన్ని రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వును సుప్రీంకోర్టు గత గురువారం సమర్థించింది. ఈ ప్రక్రియ అంతా మోసం.. ద్రోహంతో తారుమారు చేయబడిందని అభిప్రాయపడింది. ఈ నియామకానికి విశ్వసనీయత లేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. హైకోర్టు నిర్ణయంలో ఎలాంటి తప్పు కనిపించడం లేదని భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తి పీవీ. సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ నియామకాలన్నీ మోసపూరితంగా జరిగాయని తెలిపింది. అయితే హైకోర్టు ఉత్తర్వుల్లో సుప్రీంకోర్టు కొన్ని మార్పులు చేసింది. 2016లో నియామకం అయినప్పటి నుంచి పొందిన జీతాన్ని తిరిగి ఇచ్చేయాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును మాత్రం సుప్రీం ధర్మాసనం సవరించింది. అలా జీతం ఇవ్వాల్సిన అవసరం లేదని సుప్పీంకోర్టు స్పష్టం చేసింది. ఇక మూడు నెలల్లోపు కొత్త ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది. తాజాగా సుప్రీంకోర్టు తీర్పును మమతా బెనర్జీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ తీర్పును అంగీకరించబోనని ప్రతిజ్ఞ బూనారు.

# బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారు

మొదటి పేజి తరువాయి



బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

బీహార్‌లో రాజకీయ వేడి పెరుగుతోంది. ముఖ్యంగా ఈ ఏడాది చివరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, ప్రధాన పార్టీలన్నీ తమ తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇటీవలి బీహార్ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలను హాట్ టాపిక్‌గా మార్చాయి. బెగుసరాయ్‌లో నిర్వహించిన యువజన ర్యాలీలో పాల్గొన్న రాహుల్, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

యువతకు ఉద్యోగాలెక్కడ? ప్రభుత్వం చేతులెత్తేసిందా?

రాహుల్ గాంధీ తన ప్రసంగంలో, 'బీహార్ యువత రాష్ట్రం విడిచి వలస వెళ్ళకుండా, ఇక్కడే ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమవుతోంది?' అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. బీహార్‌లో విద్యావంతుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, ఉద్యోగ అవకాశాలు మాత్రం దారుణ స్థితిలో ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. యువతను వలసల బాట పట్టించడమే ప్రభుత్వం చేసే 'పట్టిన చెయ్యి' అయితే, అటువంటి పాలన ఎందుకు కావాలి? అని నిలదీశారు.

మోసపోకండి.. తప్పుడు ప్రచారాలను నమ్మకండి

ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 'వాస్తవాలు తెలుసుకోండి, మీ భవిష్యత్తును మీరే నిర్మించుకోండి,' అని యువతను ప్రేరేపించారు. యువతలో మరింత చైతన్యం తీసుకొచ్చే విధంగా ఆయన మాటలు ఉన్నాయి. గత పదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం ఏమి చేసింది అన్న ప్రశ్నను రాహుల్ ఎత్తిపోశారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గళమెత్తిన యువశక్తి

ఈ ర్యాలీకి ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ నాయకత్వం వహించారు. బెగుసరాయ్ వీధుల్లో వేలాదిమంది యువత పాల్గొనడం గమనార్హం. కన్హయ్య మాట్లాడుతూ, 'ఇది కేవలం ర్యాలీ కాదు, ఇది బీహార్‌ను మారుస్తున్న యువశక్తి యొక్క గళం,' అని అన్నారు. యువతకు ఉద్యోగాలు, న్యాయం, విద్య, భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం నిశ్చలంగా ఉండటం బాధాకరమని పేర్కొన్నారు.

కాంగ్రెస్ వ్యూహానికి వేగం పెంచిన నియామకాలు

బీహార్ ఎన్నికల్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే గట్టిగా రంగంలోకి దిగింది. రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించడం ద్వారా పార్టీ తన కార్యకలాపాలకు కొత్త ఊపునిచ్చింది. 'ఇది కేవలం పదవుల మార్పు కాదు%ౌ% బదిలీగా సమర్థవంతమైన నాయకత్వం ద్వారా గెలుపు లక్ష్యాన్ని చేరుకోవడం' అని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి.

రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లోనే

రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారు - 'బీహార్ భవిష్యత్తు రాజకీయ నాయకుల చేతుల్లో కాదు, యువత చేతుల్లో ఉంది.' యువత ఏం కోరుతున్నారో తెలుసుకోవాలంటే ఈ ర్యాలీకి వచ్చిన సంఖ్య చూసినా సరిపోతుంది. అభ్యుదయ శక్తులు రాజకీయంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలపై పట్టుదలతో పోరాడే నాయకత్వం అవసరమని చెప్పారు.

ఎన్నికల ముందు పొలిటికల్ ఫైట్ ముదురుతోంది

ఇక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, రాష్ట్రంలోని ప్రధాన పార్టీల మధ్య పోటీ ముదురుతోంది. జేడీయూ - బీజేపీ సంకీర్ణం ఇప్పటికే ప్రచారానికి రంగం సిద్ధం చేస్తుండగా, కాంగ్రెస్ పార్టీ యువతను ముందుకు నడిపించే వ్యూహంతో ముందుకు సాగుతోంది. రాహుల్ వ్యాఖ్యలు ఈ ఎన్నికల్లో యువత ఓటు ప్రాధాన్యత ఎంత ఉన్నదీ స్పష్టం చేస్తున్నాయి.

ముగింపు: యువతే మార్పుకు మూలం

బీహార్‌లో రాజకీయ మార్పు కావాలంటే యువత పాత్ర కీలకం. రాహుల్ గాంధీ చెప్పినట్టు, 'యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమే.' ఇదే మాట ఇప్పుడు బీహార్ వీధుల్లో వినిపిస్తోంది. ఉద్యోగాలు, అభివృద్ధి, భద్రత అనే మూడు ప్రధాన అంశాలపై బలమైన ఉద్యమం బీహార్‌ను మార్చే అవకాశముంది. రాబోయే ఎన్నికల్లో యువత నిర్ణయం కీలకంగ కానుంది.

## ఆ రాష్ట్రాలపై బీజేపీ గురి.. రంగంలోకి అమిత్ షా

మొదటి పేజి తరువాయి

ఏప్రిల్ నుంచి ప్రారంభమై, ఎన్నికలు ముగిసే వరకు కొనసాగనున్నాయి. పటిష్ట వ్యూహం తో బీజేపీ ఈ మూడు రాష్ట్రాల్లో తన ఓటు బ్యాంకును పెంచుకునేందుకు, ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతోంది.

బీహార్‌లో బీజేపీ వ్యూహం : బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు 2025 అక్టోబర్-నవంబర్‌లో జరగనున్నాయి. ఈ రాష్ట్రంలో బీజేపీ జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ)లో కీలక భాగస్వామిగా ఉంది. ఇందులో నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతా దళ్ (యునైటెడ్), చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), ఇతర చిన్న పార్టీలు ఉన్నాయి. అమిత్ షా ఏప్రిల్ 30,మే 1 తేదీల్లో బీహార్‌లో పర్యటించనున్నారు. ఈ సమయంలో ఆయన పట్నా, గయ,భాగల్పూర్ తదితర నగరాల్లో సమావేశాలు నిర్వహించి, బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నారు. బీహార్‌లో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు, రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం అయిన రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ కూటమిని ఎదుర్కొనేందుకు బీజేపీ ఈ పర్యటనలను చేపడుతోంది. గత ఎన్నికల్లో బీజేపీ 74 సీట్లు గెలుచుకున్నప్పటికీ, ఈసారి సీట్ల సంఖ్యను 100కి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. షా ఈ పర్యటనల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లను ఆకర్షించేందుకు కేంద్ర పథకాలైన ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటివాటిని హైలైట్ చేయనున్నారు. టీఎంసీకి సవాలు విసిరేందుకు.. పశ్చిమ బెంగాల్‌లో 2026 మార్చి-ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రంలో బీజేపీ అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కి ప్రధాన ప్రత్యర్థిగా ఉంది. 2021 ఎన్నికల్లో టీఎంసీ 215 సీట్లతో ఘన విజయం సాధించగా, బీజేపీ 77 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. అమిత్ షా ఏప్రిల్ 14-15 తేదీలలో కోల్‌కతా, హౌరా, ముర్షిదాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. బీజేపీ ఈ రాష్ట్రంలో తన ఓటు శాతాన్ని 40 శాతం నుంచి 50శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పర్యటనలో అమిత్‌షా స్థానిక నేతలతో ఎన్నికల ప్రచార వ్యూహాలను రూపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించనున్నారు.

తమిళనాడులో కొత్త ఒరవడి :తమిళనాడులో 2026 మార్చి-ఏప్రిల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ రాష్ట్రంలో బీజేపీ గతంలో ఎన్నడూ గణనీయమైన విజయం సాధించలేదు. కానీ ఇప్పుడు అధికార డీఎంకే-ఇండియా కూటమి ని ఎదుర్కొనేందుకు ఏఐఏడీఎంకేతో మళ్లీ పొత్తు కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. అమిత్ షా ఏప్రిల్ 10-11 తేదీల్లో చెన్నై, కోయంబత్తూర్, మధురైలో పర్యటించనున్నారు. ఈ సంద ర్భంగా ఆయన ఏఐఏడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామితో సమావేశమై, కూటమి ఒప్పందంపై చర్చలు జర పనున్నారని సమాచారం. 2021 ఎన్నికల్లో ఈ రెండు పార్టీల కూటమి 66 సీట్లు గెలిచినప్పటికీ, తర్వాత విడి పోయాయి. ఈసారి బీజేపీ తమిళనాడులో కనీసం 50 సీట్లు గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. షా పర్య టనల్లో రామేశ్వరం తదితర ఆధ్యాత్మిక కేంద్రాల్లో హిందుత్వ ఎజెండాను ప్రచారం చేయడంతో పాటు, డీఎంకే ద్రవిడ రాజకీయాల ఆధిపత్యంపై విమర్శించే అవకాశం ఉంది. అలాగే కేంద్ర ప్రాజెక్టులైన పం బన్ వంతెన, రైల్వే ఆధునీకరణలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేయనున్నారు.

### ముఖ్యంగా ఈ మూడు తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

చాలా వ్యాధుల నివారణకు డైట్ కంట్రోల్ చేసుకోవడం తప్పనిసరి అని పేర్కొన్నారు. అదెలాగో కూడా చంద్రబాబు వివరించారు. "నలుగురు సభ్యులు ఉన్న కుటుంబంలో ఉప్పు నెలకు 600 గ్రాముల మాత్రమే వాడాలి. వంట నూనె కూడా నెలకు 2 లీటర్లు మాత్రమే వాడాలి. చక్కెర కూడా నెలకు 3 కిలోలు వాడితే సరిపోతుంది. సమతుల్యమైన డైట్ తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా... ఉప్పు, వంట నూనె, చక్కెర తగ్గిస్తే ఆరోగ్య సమస్యలు దరిచేరవు. ప్రతి రోజు అరగంట పాటు వ్యాయామం చేయాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నా. వీలైతే ప్రాణాయామం చేయాలని పిలుపునిస్తున్నా. ఇటీవల రూపొందించిన న్యూట్రిఫుల్ యాప్ కు స్కోచ్ అవార్డు లభించింది. ఈ యాప్ ను 4 లక్షల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు" అని వివరించారు. కాగా, రాష్ట్రంలో పెరిగిన వైద్య ఖర్చులు, పలు రకాల జబ్బులపై ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చంద్రబాబు వివరించారు. అమరావతిలో గ్లోబల్ మెడిసిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 100 నుంచి 300 పడకలు ఉండే ఆసుపత్రులు నెలకొల్పేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. కుప్పంలో డిజిటల్ హెల్త్ సర్వే సెంటర్ ఏర్పాటు చేశామని చెప్పారు. గుండె జబ్బులు, డయాబెటిస్, హైపర్ టెన్షన్, శ్వాసకోశ వ్యాధుల వంటి సమస్యలు కొన్ని చోట్ల విస్తృతంగా పెరుగుతున్నాయని సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పురుషుల కంటే మహిళల్లో అధికంగా హైపర్ టెన్షన్ కనిపిస్తోందని పేర్కొన్నారు. ఆహారపు అలవాట్ల వల్ల కొన్ని జిల్లాల్లో మధుమేహం ఎక్కువగా ఉందని వెల్లడించారు.

## బీజేపీని 8 స్థానాల్లో గెలిపిస్తే
## కేంద్ర బడ్జెట్‌లో ఇచ్చిన నిధులు సున్నా

హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని 8 స్థానాల్లో గెలిపిస్తే కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన నిధులు శూన్యమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణకు బీజేపీ నేతలు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మెట్రోకు నిధులు కోరితే ఇవ్వలేదని ఆరోపించారు. మూసీ పునరుజ్జీవనానికి నిధులు అడిగితే రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఎప్పుడైనా మాట్లాడారా అని ఆయన ప్రశ్నించారు. మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు అడగడం లేదని నిలదీశారు. తెలంగాణలోని ప్రాజెక్టుల గురించి బీజేపీ నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదని మండిపడ్డారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉందని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వేలాది ఎకరాలు అమ్మేసిందని, లక్ష ఎకరాలను డీఫారెస్ట్ చేస్తే ఎందుకు అడగలేదని బీజేపీ నేతలను ఆయన నిలదీశారు.

# అమరావతి కేంద్రం గుడ్ న్యూస్,
# రూ.4285 కోట్ల నిధులు విడుదల

అమరావతి : ఏపీ రాజధాని అమరావతికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.4285 కోట్ల నిధులు విడుదల చేసింది. రాజధాని నిర్మాణ పనుల కోసం ప్రపంచ బ్యాంకు, ఏడీబీ నిధులు 25 శాతం విడుదల చేసింది. ఈ నిధులకు కేంద్రం వాటా రూ.750 కోట్లు కలిపి మొత్తం రూ.4285 కోట్లు ఇచ్చింది. అమరావతిలో పనులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో 25 శాతం నిధులు అడ్వాన్స్‌గా ఇవ్వాలని సీఆర్డీఏ కేంద్రాన్ని కోరింది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా నిధులను విడుదల చేసింది.

అమరావతిలో ప్రధాని మోదీ పర్యటన

ప్రధాని మోదీ ఏపీ రాజధాని అమరావతిలో పర్యటనకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీ ఏప్రిల్ మూడో వారంలో ఏపీకి రానున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని పర్యటన కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. ఈ కార్యక్రమానికి లక్షల్లో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తుంది. వెలగపూడి సచివాలయం సమీపంలో 250 ఎకరాల్లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు పనులు ప్రారంభించారు. సామాన్య ప్రజలతో పాటు వీవీఐపీలు, వీఐపీల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సభాస్థలికి చేరుకునేందుకు మొత్తం 8 మార్గాలను గుర్తించారు.

దేశంలోకెల్లా అతిపెద్ద రైల్వే స్టేషన్

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభం అవుతున్నాయి. అమరావతి నగరాన్ని రోడ్డు, రైలు, వాయు మార్గాల ద్వారా నేరుగా అనుసంధానించేలా, అత్యధునిక పరిజ్ఞానంతో మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. అమరావతిలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రైల్వేస్టేషన్‌ను నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో దేశంలోకెల్లా అతిపెద్ద రైల్వేస్టేషన్‌ను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో కోసం ఏపీ ప్రభుత్వం రైల్వేశాఖకు సుమారు 1500 ఎకరాలు అప్పగించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. అమరావతి రైల్వేలైన్‌ను రెండు దశలుగా చేపట్టాలని కేంద్ర రైల్వేశాఖ ఇటీవల నిర్ణయించింది. మొత్తం 56.53 కి.మీ. రైల్వేలైన్‌లో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నుంచి 27 కి.మీ. లైన్‌ను మొదటి దశగా చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్ కోసం రెండు నెలల్లో టెండర్లను ఆహ్వానించనున్నారు. తొలి దశలోనే దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. మేర రైల్వే బ్రిడ్జి నిర్మాణం చేపడతారు. వచ్చే రెండు నెలల్లోగా భూసేకరణ పూర్తి చేయగలమని రైల్వే శాఖ ధీమా వ్యక్తం చేసింది. తొలిదశ పనుల కోసం సుమారు రూ.800 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. తాడికొండ మండలంలో రైల్వే లైన్ కోసం భూములిచ్చేందుకు కొందరు రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో అక్కడ భూసేకరణ ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది. అమరావతి రైల్వేస్టేషన్‌ను ఎయిర్ పోర్టు తరహాలో నగర శివారులో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. దేశంలోకెల్లా అతిపెద్ద మోడల్ రైల్వేస్టేషన్‌గా అత్యాధునిక సౌకర్యాలతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా దీనిని నిర్మించాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

# మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు...మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా..

మొదటి పేజి తరువాయి



తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం ప్రజలకు యర్రబాలెం డాన్ బాస్కో స్కూలు ఆవరణలో పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, నివసిస్తున్న ప్రాంతంలోనే పట్టాలు ఇవ్వాలన్నది ఎన్నో ఏళ్ల కల అని అన్నారు. గతంలో జిరాక్స్ కాగితాలకే వేలకు వేలు ఖర్చు అయ్యేవని, ఇప్పుడు ఆ కష్టం తీరిందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఇంటి పట్టాలు ఇస్తున్నామని తెలిపారు. మూడు రకాల భూములు ఉండగా, తొలి విడతలో 3 వేల మందికి పట్టాలు అందిస్తున్నామని, రెండో విడతలో ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివసించేవారికి, మూడో విడతలో అటవీ, ఇరిగేషన్ భూముల్లో నివసించేవారికి పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 3 వేల మందికి బట్టలు పెట్టి మరీ అయిదు రోజులపాటు నిలబడి పట్టాలు ఇస్తున్నానని, ఇది ప్రజల మీద తనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని లోకేశ్ అన్నారు.

ఆ నిర్ణయమే నా జీవితాన్ని మార్చేసింది

మంగళగిరిలో పోటీ చేయాలనే నిర్ణయమే నా జీవితాన్ని మార్చింది. 2019 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, మంగళగిరి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేశాను. ప్రజల ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని పథకం ద్వారా ఉచితంగా మందులు అందిస్తున్నాం, మహిళలు స్వంత కాళ్లపై నిలబడేందుకు కుట్టు శిక్షణ ఇచ్చి మిషన్లు అందజేస్తున్నాం. పిల్లలు ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయడంతో పాటు మంగళగిరి ప్రీమియర్ లీగ్ కూడా ప్రారంభించాం. పేద ఇళ్లలో జరిగే పెళ్లిళ్లకు బట్టలు పెట్టాం, కోవిడ్ సమయంలో ఆక్సిజన్, మందులు అందజేశాం, అమెరికా డాక్టర్లతో టెలిమెడిసిన్ సేవలు అందించాం.

మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు

నేను ఓడిపోయినపుడు అందరూ ఎగతాళి చేశారు. ఇటీవల ఎన్నికల్లో మీరు కొట్టిన దెబ్బకు అక్కడనుంచి సౌండ్ లేదు. ఎన్నికలపుడు అందరూ సర్వేలు చేస్తారు. టీడీపీ సర్వేలో కూడా కుప్పం కంటే మంగళగిరి వెనకబడి ఉంది. ఎన్నికలయ్యాక చంద్రబాబును కలిశా, మీకన్నా ఒక్క ఓటు అయినా ఎక్కువ వస్తుందని చెప్పా. చెప్పినట్లే అత్యధికంగా 91 వేల మెజారిటీతో గెలిచా. మీరు నా గౌరవం, పరువు నిలబెట్టారు, మీ కోసం అహర్నిశలు శ్రమిస్తా. ఇంటిపట్టాలతో పాటు భూగర్భ డ్రైనేజి, నీరు, భూగర్భ గ్యాస్, కరెంటు కార్యక్రమాలు కూడా చేపట్టాం, టెండర్లు నడుస్తున్నాయి. జూన్ నుంచి పనులు ప్రారంభమవుతాయి. లక్ష్మీనరసింహస్వామి గుడిని కూడా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశానాలు కూడా అభివృద్ధి చేస్తున్నాం. పద్ధతి ప్రకారం చేయాలనే ఉద్దేశంతో ఆచితూచి అడుగులు వేస్తున్నాం.

భారీ మెజారిటీ వల్లే చర్చ లేకుండా ఆమోదం

భారీ మెజారిటీతో గెలిపించినందునే నేను తీసుకెళ్లే ప్రతిపాదనలకు ఎటువంటి చర్చ లేకుండా ఆమోదం తెలుపుతున్నారు. రెండవ కేబినెట్ సమావేశంలోనే వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అనుమతి వచ్చింది. ఈ నెల 13న ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నాం.

## : మోదుగుల వేణుగోపాల్ రెడ్డి తండ్రి:.... మోదుగుల పాపిరెడ్డి అకాల మరణం



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : మాజీ నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి తండ్రి మోదుగుల పాపిరెడ్డి రాత్రి అకాల మరణం చెందినారు. ఈ విషయం తెలుసుకున్న పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాపిరెడ్డి పార్థవ దేహమును సందర్శించి శ్రద్ధాంజలి ఘట్టించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు.

## రేషన్ దుకాణాల్లో ప్రధాని మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు వినతి



ఆత్మకూరు /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 7/ ( జనం రిపోర్టర్ ) : బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రతి తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తికి ప్రధానమంత్రి గరీబ్ అన్న కళ్యాణ్ యోజన పథకం కింద 5 కేజీల ఉచిత బియ్యాన్ని సరఫరా చేస్తుందని ప్రతి రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేయాలని బిజెపి మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆత్మకూర్ తహసిల్దార్ షేక్ చాంద్పాషాకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు.ఇప్పటికీ చాలా రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టడం లేదు మనకున్న ప్రాథమిక సమాచారం ప్రకారం ప్రతి రేషన్ షాపులో ప్రధానమంత్రి ఫోటో పెట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా కలెక్టర్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొన్నిచోట్ల ఫోటో పెట్టడం లేదని తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ నిర్లక్ష్య ధోరణిని ఖండిస్తూ ఆత్మకూర్ మండల తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. తక్షణమే రేషన్ షాపుల్లో మోడీ ఫోటో ఉండాలి లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తాసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజనేయులు ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు బోరెల్లి రామ్, మేడపల్లి మాసన్న , బలవీర్, వెంకటేష్ , లక్ష్మీకాంత్, పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అభిమానులు... నాయకులుగా ఎదగాలి




రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు రాజకీయాలలో నాయకులుగా ఎదగాలని ఆ పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వార్డు అధ్యక్ష, కార్యదర్శుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం శుభపరిణామం అన్నారు. అభిమానం ఉంటే సరిపోదని నాయకత్వ లక్షణాలు కూడా పెంపొందించుకోవాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత రాజకీయాలలో కూటమి ప్రభుత్వానికి జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. పవన్ కళ్యాణ్ మహోన్నత ఆశయాలు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు మనుగడ సాగించాలంటే కార్యకర్తల పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. ఈ మేరకు జనసేన పార్టీకి మహేష్ చేస్తున్న నిస్వార్ధ సేవలను కొనియాడారు. అనంతరం అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదని, ప్రజా సేవ చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ గొప్ప ఆశయాలతో రాజకీయాలలోనికి వచ్చారని చెప్పారు. రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ అడ్డా అనే విధంగా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు కమతం సాంబశివరావు మాట్లాడుతూ పురపాలక సంఘంలో వార్డు అధ్యక్ష కార్యదర్శులుగా నియమితులైన నాయకులు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేయాలన్నారు. ప్రతి వార్డులోనూ జనసేన పార్టీ మార్క్ ను క్రియేట్ చేయాలన్నారు. రానున్న పురపాలక సంఘ ఎన్నికలే టార్గెట్ గా పురపాలక సంఘంలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. నేటి అభిమానులు రేపటి నాయకులుగా ఎదిగేందుకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్, మలిశెట్టి సాయి, సురేష్, లీగల్ సెల్ నాయకులు మెండు సుబ్బారావు, వెంకటగిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె పట్టణాభివృద్ధికి రూ .6.5 కోట్ల నిధులు

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో రేపల్లె పురపాలక సంఘ అభివృద్ధికి రూ. 6.5 కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులనుసమకూర్చటం జరిగిందన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు రక్షిత తాగునీరు నిరంతరం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. నీటి ఎద్దడి లేకుండా వేసవిలోనూ పట్టణ ప్రజలకు సమృద్ధిగా తాగునీరు అందజేస్తామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్రలో భాగంగా పట్టణాన్ని స్వచ్ఛ రేపల్లెగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, దోమల నివారణకు ఎబెట్స్ మందులతో పాటు ఫాగింగ్ చేస్తున్నట్లు వివరించారు. వేసవిలో పట్టణ ప్రజలు సేద తీరేందుకు చంద్రమౌళి పార్కును రూ .20 లక్షల రూపాయలు నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. చిన్నారులు, మహిళలు ఆహ్లాదంగా గడిపే విధంగా చంద్రమౌళి పార్కును సుందరంగా తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. ఇప్పటికే పట్టణంలో రూ 1.5 కోట్ల పనులు పూర్తి చేశామని, మరో రెండు కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. అయితే మరో రెండు కోట్ల అభివృద్ధి పనులకు టెండర్లు పిలవాల్సి ఉందన్నారు. రానున్న రోజుల్లో రేపల్లె పట్టణాన్ని ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలనే ఆశయంతో మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని వివరించారు.

## భీమారంలో మునిగంటి భారతమ్మ అంతక్రియలు





హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వరంగల్ నగర పరిధిలోని 55వ డివిజన్ భీమారంలో ఈరోజు మునిగంటి సతీష్ చాకలి ఇతని భార్య భారతమ్మ నిన్నటి దినమున మృతి చెందినది వీరు గత 15 సంవత్సరాల క్రితం బతుకు దెరువు కోసం భీమారం వచ్చారు వీరి వృత్తి చాకలి పని మెయిన్ రోడ్డులో బట్టలు ఇస్త్రీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఎవరు ఇక్కడ తోడు నీడ లేరు వారు ఇరువురు కలసి హుస్నాబాద్ నుండి బ్రతుకుతెరువు కోసం వలస వచ్చి చాకలి పని మరియు బట్టలను ఇస్త్రీ చేసుకుంటూ బ్రతుకుతున్నారు నిన్న మధ్యాహ్నం వడ దెబ్బతో భారతమ్మ మృతి చెందారు వారి కుటుంబ పరిస్థితి బాగాలేక బీదస్థిలో ఉన్నందున పెంతకోస్తు చర్చి ఆధ్వర్యంలో పాస్టర్ బేనుహార్ సారాధ్యంలో సమాధి కార్యక్రమం జరిపించారు భీమారం లోని కొంత మంది వారి పరిస్థితి బాగాలేక పోవడం చూసి కొంత మంది దాతలు సహాయ సహకారంతో సమాధి చేయడం జగిందిఈ కార్యక్రమం చేయడం జగింది ఈ కార్యక్రమంలో పాస్టర్ సంగాల అబ్రహం,సంగాల విక్టరీబాబు,సంగాల కోటేశ్వర్, పెండ్యాల వీనస్,మీసాల ప్రవీణ్,సంగాల దేవిడ్,సంగాల సునీల్,ప్రవీణ్,సంగాల హోమ్ గార్డ్ రాజు,సంగాల ఉదయకుమార్, సంగాల క్రాంతికుమార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కొంకనివానిపల్లిలో సన్నబియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 7/ ( జనం రిపోర్టర్ ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాపుల్లో సన్న బియ్యం కార్యక్రమాన్ని సోమవారం వనపర్తి జిల్లా అమరచింత మండలం కొంకనివాని పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ గ్రామ నాయకులు కురుమూర్తి నాగరాజు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ షాపుల్లో చేపట్టినట్లు వారి సందర్భంగా అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్ గోవర్ధన్ భగవంతుడి రాఘవేంద్ర తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాధారణ కాన్పుల వలన ప్రయోజనం 2023 -2024 సంవత్సరంలో400 కాంపులు




రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కానుపుల వల్ల కలుగు లాభాలు మరియు ఆపరేషన్ కాన్పు వల్ల జరుగు అనర్థాలు గురించి అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ విషయమై ప్రముఖ స్త్రీల మరియు ప్రసూతి వ్యాధి నిపుణులు డాక్టర్ శ్వేత మాట్లాడుతూ 23- 24 సంవత్సరానికి గాను 400 కాన్పులను రేపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేయడమైనది అందులో 50 శాతానికి మించి ఆపరేషన్ కాన్పులు చేయడం అనేది జరిగినది. గర్భిణీ సమయంలో వ్యాయామము మరియు ఇంటిలోని పనులు చేయడం వలన సాధారణ కాన్పు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. సాధారణ కాన్పు తర్వాత మహిళ త్వరగా తన రోజువారి కార్యక్రమాలను చేసుకొనటానికి అవకాశం ఉంటుంది. ఆరోగ్యకరమైనటువంటి ఆహారము మరియు రెగ్యులర్ చెకప్ లు చేయించుకొనడం ద్వారా బిడ్డకు గాని తల్లికి గాని ఏదైనా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి ఉంటే ముందుగానే పసికట్టి దానికి తగిన చికిత్స చేయుటకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఆపరేషన్ కాన్పు చేసినప్పుడు తల్లి ఎక్కువ రోజులు ఆస్పత్రిలో ఉండవలసి రావడము మరియు తన దైనందిన కార్యక్రమాలు చేసుకొనడానికి ఎక్కువ రోజులు సమయం పట్టడం జరుగుతుంది. ఇంకా తలనొప్పి నడుము నొప్పి బలహీనత వంటి ఇతర సమస్యలు కూడా రావచ్చు. ఆపరేషన్ చేయవలనా వద్దా అనేది స్త్రీల మరియు ప్రసూతి వ్యాధి నిపుణులు నిర్ణయిస్తారు .తల్లిదండ్రులు మరియు గర్భిణీ స్త్రీ కాన్పు సమయంలో డాక్టర్ గారికి సహకరించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమం నందు సూపర్నెంట్ డాక్టర్ సుధాకర్ డాక్టర్ పృథ్వీ గణేష్ డాక్టర్ జీవన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు...

## ఈ నెల 8 నుండి 22వ తేదీ వరకుపోషణ్ఉపక్వాడ



నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో " పోషన్ లి లిపక్వాడ " కార్యక్రమం నిర్వ దూహించుటజరుగుతుందని ,పల్లపట్ల ప్రాజెక్టు అధికారిణి శ్రీమతి ఎం . అనసూయ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు , మహిళలు తీసుకొన వలసిన పౌష్టికాహారం, మొదటి 1000 రోజుల సంరక్షణ (ఒక స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చేవరకు తీసుకోవలసిన జాగ్రత్తలు) పిల్లలో పోషకాహారం ఎలా నివారించాలి ? పిల్లలలో ఊబకాయాన్ని తగ్గించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలి ఎలా అలవాటు చేయాలి. అనే అంశాలు తెలియచేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ప్రతి అంగన్వాడి, పంచాయతీ, సచివాలయాలు ,మండల స్థాయిలలో సమావేశాలు ఏర్పాటు చేసి, పెరుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య తనిఖీలు, త్రాగునీరు ,హ్యాండ్ వాష్ ,లబ్ధిదారుల ముందస్తు నమోదు ,చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తామని తెలియజేసిరి. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని లబ్ధిదారుల కు పూర్తి అవగాహన కల్పించే దరని తెలియ చేసినారు." పోషన్ పక్వాడ "కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు మరియు లైన్ డిపార్ట్మెంట్స్ వారి సహకారం తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలియజేసినారు.

## చలివేంద్రం ప్రారంభం



నిజాంపట్నం, ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రమైన నిజాంపట్నం తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఇంచార్జ్ తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాసిల్దార్ మరియు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి తో కలిసి సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా కార్యాలయాలకు రానున్న మండల ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో దోహదపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి.అంజుమాన్ కమిటీ..



పొన్నూరు (జనం రిపోర్టర్) :భారతదేశంలోని ముస్లిం మైనారిటీలను అణగతొక్కేందుకే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లోని ఉభయ సభల్లో వక్ఫ్ బిల్ ఆమోదించి, భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి నల్ల చట్టాలను తీసుకువచ్చిందని పొన్నూరు అంజుమన్ కమిటీ అధ్యక్షులు మగ్బుల్ బేగ్ విమర్శించారు. గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో సోమవారం పొన్నూరు అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల పార్లమెంటులో ఆమోదించి, చట్టం చేయబడిన వక్ఫ్ బిల్లుకు నిరసనగా ముస్లిం మైనారిటీలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పొన్నూరు అంజుమన్ కమిటీ అధ్యక్షులు మగ్బుల్ బేగ్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. వెంటనే రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేయబడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వుయ్ వాంట్ జస్టిస్, రద్దు చేయాలి వక్ఫ్ బిల్లును, నల్ల చట్టాలు ఎత్తివేయాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు, ముస్లిం యూత్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలు అభినందనీయం ఎమ్మెల్యే ధూళిపాళ్ల.




పొన్నూరు (జనం రిపోర్టర్) :అంగన్వాడీల సేవలు అభినందనీయమని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు.సోమవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సి ఎస్ ఆర్ విభాగంలో పౌష్టిక ఆహార లోపంపై అంగన్వాడీల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మాతా శిశువులకు పౌష్టికాహారం అందాలని అంగన్వాడీలదే అందులో కీలక పాత్ర అని విశదీకరించారు. సి ఎస్ ఆర్ సేవలు విస్తృతం చేయాలని సూచించారు.వర్సిటీ బడ్జెట్లో నిధుల కేటాయింపు హర్షణీయమని ప్రశంసించారు. మాత శిశువులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని, పోషకాహారాన్ని వారికి సక్రమంగా చేర్చే బాధ్యత అంగన్వాడీలదే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాకాని మండలంలోని 54 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా వర్సిటీ వీసీ ఆచార్య గంగాధర రావు, రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, సి ఎస్ ఆర్ విభాగం సంచాలకురాలు బి బబిత, సి ఎస్ ఆర్ విభాగం కార్య నిర్వహణ అధికారి డాక్టర్ మండూరు వెంకట రమణ పాల్గొన్నారు. ఉపన్యాసకులుగా డాక్టర్ వెంకట రమణమ్మ, ఆచార్య పి కిరణ్మయి, ఆచార్య కె వి శాంతిశ్రీ,డాక్టర్ రమణ మూర్తి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వర్సిటీ దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, ప్రత్యేక విధుల అధికారి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ రవికుమార్, ప్రవేశాల విభాగం సంచాలకులు ఆచార్య పి బ్రహ్మజీ, దూర విద్యా కేంద్ర పరీక్షల సమన్వయకర్త ఆచార్య డి రామచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో పట్టివేత.



పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం మాచవరం గ్రామంలో ఆదివారం రాత్రి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను అందిన సమాచారం మేరకు పొన్నూరు రూరల్ ఎస్ఐ కిరణ్ బాబు అదుపులోకి తీసుకున్నారు. ఆటోను స్టేషన్ కు తరలించారు. రేషన్ బియ్యం సుమారు 10 క్వింటాళ్లు గా గుర్తించామన్నారు. ఆటో డ్రైవర్ పై కేసునమోదు చేశామన్నారు. త్వరలో సివిల్ సప్లై అధికారులు బియ్యాన్ని అప్పగిస్తామని తెలిపారు. మండల పరిధిలో రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కిరణ్ బాబు హెచ్చరించారు.

## సీకేయం కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ ఓడిలను రద్దు చేయాలి



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :వరంగల్ సికెయం కళాశాలలో ఇటీవల ఓడి మీద వచ్చిన టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ గురించి సీకేఎం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది కనీసం 200 మంది విద్యార్థులు కూడా లేని సీకేఎం కళాశాలలో ఓడి రెన్యువల్ కు స్వయంగా కళాశాల తరపున అఫీషియల్ లెటర్ ను పేర్లతో సహా గవర్నమెంట్ కు పంపడం ఎంతవరకు కరెక్ట్ అని కళాశాల పూర్వ విద్యార్థులు ఇన్చార్జి ప్రిన్సిపల్ ని కళాశాల యాజమాన్యాన్ని లెటర్ రూపకంగా అడిగినారు వెంటనే అదే కాలేజీ యాజమాన్యం వీరి ఓఢీలను రద్దు చేయమని గవర్నమెంట్ కిఅఫీషియల్ లెటర్ ని పంపించాలని పూర్వ విద్యార్థులు డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థి సంఘాలను ఆశ్రయించి ఈ విషయాన్ని మీడియా దృష్టికి మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి అలాగే హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వీరి అక్రమ ఓడీలను రానున్న రోజుల్లో రద్దు చేపించి తగిన బుద్ధి చెప్తామని చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన మాస్కుల శివ,వినోద్,చరణ్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు



## ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుళ్లను అభినందించిన సీఐ




చొప్పదండి,(జనం రిపోర్టర్) :చొప్పదండి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పరశురాములు, రవీందర్లు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందారు. చొప్పదండి సిఐ ప్రకాష్గౌడ్ మరియు చొప్పదండి ఎస్ఐ సురేందర్ చేతుల మీదుగా పదోన్నతి తీసుకోని పరశురాములు మెదక్ జిల్లాకి, రవీందర్ కామారెడ్డి జిల్లాకి పదోన్నతి పై బదిలి అయ్యారు.పదోన్నతి పొందిన ఇరువురిని సిఐ మరియు ఎస్ఐ, సిబ్బంధి శుభకాంక్షలు తెలియజేశారు.

# నేడు ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి రాజవొమ్మంగి మండల పర్యటన



రాజవొమ్మంగి, ఏప్రిల్ 7 జనం రిపోర్టర్:అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో మంగళవారం ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో హెచ్ యు డి సి ఒ వారి ఆర్థిక సహాయంతో సుమారు 27 పాఠశాలలకు బహూకరించిన సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొననున్నారని ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేయడమైనదని మండల తెదేపా కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు అనంతరం వట్టిగడ్డ రిజర్వాయర్ ద్వారా పంట పొలాలకు నీరు వెళ్లే కాలువ మరమ్మత్తు పనులు ఎస్సీ పేట సమీపంలోని పనులను పరిశీస్తారని పెద్దిరాజు తెలిపారు ఈ సందర్భంగా కూటమి నాయకులు కార్యకర్తలు, అనుబంధకమిటీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని ఆయన కోరారు

## శివపురం గ్రామంలో వనభోజనాల కార్యక్రమం



శింగనమల మండలంలోని(జనం రిపోర్టర్) : శివపురం గ్రామంలో సోమవారం వనభోజన కార్యక్రమాలు నిర్వహించినట్లు గ్రామ పెద్దలు రాముడు,పెద్ద వెంకటప్ప,తిరుపతయ్య,నాగేష్ , తిరుపాలు,పట్టాభి, రమణారెడ్డి, వడ్డే ఆదినారాయణ తెలియజేశారు.శ్రీరామ నవమి అనంతరం వచ్చే మొదటి సోమవారం వనబోజన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలియజేశారు.

# వ్యవసాయ పొలం కు దారి అడ్డగింపు.. రైతు పై మూకుమ్మడి దాడి అవమాన భారం తో ఆత్మహత్య యత్నం





మూగేతిమ్మాంపల్లి (జనం రిపోర్టర్) :గ్రామాని కి చెందిన వెంకటశివ అనే రైతు కు సంభందించిన 12 ఎకరాల వ్యవసాయ పొలం లోకి వెళ్లకుండా.. తిమ్మారెడ్డి, రాజశేఖర్, బ్రాహ్మయ్య, కేశవయ్య లు దారి అడ్డగించి సోమవారం మూకుమ్మడిగా దాడి చేయడం తో... వెంకట శివ గ్లైసిల్ (గడ్డి మందు ) తాగి ఆత్మహత్య యత్నం చేసాడు... ఆపస్మారక స్థితిలోకి వెళ్లడం తో... కుటుంబ సభ్యులు మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా... పరిస్థితి విషమంగా ఉండటం తో మెరుగైన వైద్యం కొరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. దాదాపు 8 నెలలుగా తమ పొలానికి వెళ్లకుండా అడ్డు కోవడం జరుగుతోందన్నారు... రెవెన్యూ అధికారులు దాదాపు 5 సార్లు కొలతలు వేసి... పోలీసుల సమక్షం లో హద్దు రాళ్లు నాటినప్పటికి... వాటిని దౌర్జన్యంగా తొలగించడం జరిగింది. వాటిని తొలగించొద్దని అడ్డు వెళ్లిన తన భర్త వెంకట శివ ను దారుణంగా కొట్టారాని వెంకట శివ భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి... రికార్డుల ప్రకారం తమ పొలానికి దారి చూపించాలని బాధిత కుటుంబం కోరుకుంటున్నారు.

## పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి. కమిషనర్.



పొన్నూరు(జనం రిపోర్టర్) :పొన్నూరు పురపాలక సంఘం పరిధిలోని గృహ యజమానులు తమ ఆస్తి పన్ను ,నీటి కుళాయిల పన్ను ,ఖాళీ స్థలం పన్ను,వ్యాపార సంస్థల పన్నులను సకాలంలో చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు కోరారు. ప్రభుత్వం ఇటీవల ఒకేసారి ఆస్తి పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ ప్రకటించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.సోమవారం పొన్నూరు పట్టణానికి చెందిన లీలా ప్రసాద్ ఆస్తి పన్నును ఒకేసారి చెల్లించటంతో 5శాతం రాయితీ పొందారని ఆయన తెలిపారు . పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పురపాలక సంఘానికి సహకరించాలని ఆయన సూచించారు. ఈనెల 30వ తారీఖు వరకే ఈ అవకాశమని కమిషనర్ రమేష్ బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఓ వెంకటేశ్వరరావు, డి ఈ సాంబయ్య పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం అధ్యక్షులుగా పెరుమండ్ల పరుశరాములు గౌడ్



చొప్పదండి(జనం రిపోర్టర్) :మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ యువజన సంఘం అధ్యక్షులుగా పెరుమండ్ల పరశురాములు గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పరశురాం గౌడ్ మాట్లాడుతూ..గౌడ యువజన సంఘాన్ని బలోపితం చేయడానికి కృషి చేస్తానని అలాగే సామాజిక సేవ కార్యక్రమాలు గ్రామంలోని గౌడ కుటుంబంలో ఎటువంటి సమస్య వచ్చిన ఆ కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని అన్నారు.ఉపాధ్యక్షులుగా బుర్ర మనోజ్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా బుర్ర దినేష్ గౌడ్, కోశాధికారి కైరే అజయ్ గౌడ్,ప్రచార కార్యదర్శి పెరుమండ్ల అనిల్ గౌడ్ లను ఏకగ్రీవంగా గౌడ యువజన సంఘం సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బత్తిని గోపి గౌడ్. పెరుమండ్ల మహేష్ గౌడ్,పెరుమల్ల లక్ష్మణ్ గౌడ్,సభ్యులు బొడిగ చంద్రశేఖర్ గౌడ్,పెరుమండ్ల రవి గౌడ్,పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ,బూరుగు హరీష్ గౌడ్,బొడిగ శ్రీధర్ గౌడ్,పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, బిసవేణి సాయి చంద్ర గౌడ్,పెనుమండ్ల రాములు గౌడ్,పెనుమండ్ల తిరుపతి గౌడ్. బొడిగ సందీప్ గౌడ్. మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు..

# కార్బోహైడ్రేడ్ వాడితే చట్టపరమైన చర్యలు తప్పవు ..కమిషనర్



పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని వివిధ పండ్ల వ్యాపార దుకాణాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏ ఏ పండ్లను పొన్నూరు దిగుమతి చేసుకుంటున్నారు ,ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు వినియోగిస్తున్న పండ్ల వివరాలను వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. అరటికాయలు, మామిడిపండ్లపై కార్బోహైడ్రేడ్ విషపూరిత ద్రావకాలనువాడితే చట్టపరమైన చర్యలు తప్పవని వ్యాపారులను హెచ్చరించారు. ప్రజారోగ్య పరిరక్షణమే తమ ప్రథమ కర్తవ్యంమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## పేదింటి బిడ్డలకు పెద్దదిక్కుగా నిలుస్తున్న ప్రభుత్వం



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : శాసనసభ్యులు ఎమ్మెల్యే కే ర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తిమండల సిద్దాపురం గ్రామంలో ఒక లబ్ధిదారుని ఇంట్లో సన్న బియ్యంతో భోజనం చేసిన హసన్ పర్తి మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీని నేపథ్యంలో లబ్దిదారుడి కిరణ్ ఇంట్లో ఆ కుటుంబ సభ్యులతో కలిసి స్వయంగా సహపంక్తి భోజనం చేశారు.దొడ్డు బియ్యం పంపిణీ చేసినపుడు అసలు వాటిని తీసుకునేందుకే ఆసక్తి చూపేవాళ్లం కాదని ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ అద్యక్షులు ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్, సీనియర్ నాయకులు బండ చంటి రెడ్డి, మండలం మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ జోరిక పూల,ప్రజాప్రతినిధులు గ్రామ పార్టీ అధ్యక్షులు.జిల్లా నాయకులు, మండల నాయకులు బూతు స్థాయి మరియు యూత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ 15 లక్షలతో రహదారి ప్రారంభం



నిజాంపట్నం (జనం రిపోర్టర్) :టిడిపి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని నియోజకవర్గ టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు సోమవారం మండలంలోని ప్రజ్ఞం పంచాయతీ చెక్క వారి పాలెం గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఇ జీఎస్ గ్రాండ్ ద్వారా రూ 15 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, నీటి సంఘాల అధ్యక్షులు రాగం కళ్యాణ్, కూటమి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.టిడిపి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని నియోజకవర్గ టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు సోమవారం మండలంలోని ప్రజ్ఞం పంచాయతీ చెక్క వారి పాలెం గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ ఇ జీఎస్ గ్రాండ్ ద్వారా రూ 15 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, నీటి సంఘాల అధ్యక్షులు రాగం కళ్యాణ్, కూటమి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :65 డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో ఏప్రిల్ 1 నుండి 7, 2025 వరకు, ఎస్ఆర్ యూనివర్శిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 7 రోజుల ప్రత్యేక శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ శిబిరం ముఖ్యంగా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ చైతన్యం మరియు సామూహిక సేవా భావనను పెంపొందించడానికి ఉద్దేశించబడింది.ఏప్రిల్ 7, 2025 న శిబిరం చివరి రోజున ఎల్లాపూర్ జడ్.పిహెచ్ఎస్ పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది.అనంతరం గ్రామ ప్రజల్లో పరిశుభ్రత మరియు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు విజయం ర్యాలీ చేపట్టబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా.ఏ.అప్పయ్య హాజరయ్యారు.ర్యాలీ జడ్.పిహెచ్ఎస్ పాఠశాల పరిసరాలు మరియు ఎల్లాపూర్ గ్రామాన్ని చుట్టుముట్టిందిఈ 7 రోజుల శిబిరంలో విద్యార్థులు క్రింది కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారువృక్షారోపణ మరియు పర్యావరణ అవగాహన సదస్సులుగ్రామ మరియు కమ్యూనిటీ శుభ్రత కార్యక్రమాలుపెయింటింగ్ కార్యక్రమాలుఆరోగ్య శిబిరాలు కంటి పరీక్షలు సహాప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలుప్లాస్టిక్ విముక్త అవగాహన ప్రచారాలుడోర్-టు-డోర్ అవగాహన కార్యక్రమాలువెనుకటి రోజున నిర్వహించబడిన ముగింపు సమావేశంలో పాల్గొన్న అన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో అతిథులుగా డా.ఆర్.అర్చనా రెడ్డి రిజిస్ట్రార్ డా.జి.భూపాల్ రాజ్ డీన్ ఆఫ్ అగ్రికల్చర్, డా.ఏవివి సుధాకర్ డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ మరియు ఎల్లాపూర్ జడ్.పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సంపత్, హాజరయ్యారు.ఈ శిబిరం డా. కె.రవీందర్ మార్గదర్శకత్వంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అసోసియేట్ ఫిజికల్ డైరెక్టర్ సమర్థవంతంగా నిర్వహించబడింది.

# నామాపూర్ లో ఘనంగా హోమయజ్ఞం



పెగడపల్లి, (జనం రిపోర్టర్) :పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి 40 వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా చివరి మూడవ రోజు శ్రీ శ్రీ శ్రీ హరి మౌన స్వామి రొడ్డ గూడెం వారి ఆధ్వర్యంలో 18 యజ్ఞ హోమ గీతా హవన యజ్ఞం గుండాలు కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ సందర్భంగా గీతా ప్రవచన వక్తలు మాట్లాడుతూ దేశంలో శాంతియుతంగా ప్రజలు జీవించాలంటే భగవద్గీతలోని ప్రవచనాలు చదవాలని సూచించారు. ఈ సందర్భంగా 40 దంపతులు హోమ గుండాలపై యజ్ఞం చేపట్టారు. కొమురవెల్లి విజేందర్ పద్మ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.. అనంతరం సీతారామచంద్రస్వామి ఆలయానికి వస్తు ధన అన్నదాన లడ్డు ప్రసాదం వితరణ చేసిన వారికి ఆలయ కమిటీ చైర్మన్ గోపు వీరారెడ్డి చేతుల మీదుగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ హరి మౌన స్వామి రొడ్డ గూడెం సీతారామస్వామి సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గోపు వీరారెడ్డి గ్రామస్తులు మహిళలు యువకులు భక్తులు పాల్గొన్నారు.

## రెండో దఫా అభివృద్ధి విస్తరణ పనులకు శ్రీకారం..





పొన్నూరు (జనం రిపోర్టర్) :పొన్నూరు పట్టణం అభివృద్ధి విస్తరణ పనులలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ల కిందట ప్రారంభించిన పట్టణ అభివృద్ధి పనులను సోమవారం రెండో దఫా ప్రారంభానికి అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో పోలీస్ స్టేషన్ నుండి మార్కెట్ వరకు రోడ్డు అభివృద్ధి విస్తరణ పనులు ప్రారంభించి నిలిపివేశారు. స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చొరవతో నిధులు మంజూరు చేయటంతో రెండవ దఫా అభివృద్ధి విస్తరణ పనులు మార్కెట్ సెంటర్ నుండి శాంతినగర్ ప్రారంభ రహదారి వరకు సుమారు 3.4 కే.మీ పనులు ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు. పొన్నూరు పట్టణ అభివృద్ధి విస్తరణ పనులు 6 కోట్లు నిధులతో చేపట్టనున్నట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు.

# పేదల కడుపు నింపడమే మా ధ్యేయం.... మురుమూర్, మొగల్ పహాడ్ గ్రామ సభలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 07. అంతర్గాం మండలం మురుమూర్, మొగల్ పహాడ్ గ్రామంలో జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇందిరమ్మ పాలనలో ఇందిరాగాంధి కల పేదలకు కూడు,గూడు, గుడ్డ



నినాదంతో సేవ చేసి పేదల కల్లలో సంతోషకరమైన వాతావరణం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఇక ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, అభివ్రద్ధికోసం అనేకమైన నిధులుతీసుకురావడం జరుగుతుందని, రాష్ట్రం లో పేదల ఆకలి నీ గుర్తించి ప్రతి ఒక్కరి కి కడుపు నింపాలనే ఆలోచన తో మన ప్రజా ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించడం జరిగింది. భారతదేశం లోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని ఇది ఒక చారిత్రాత్మక పథకం మన రాష్ట్రం లో ప్రారంభించారు. ప్రతి నెల ఒక్క ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందించటం జరుగుతుంది...రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్ తో అందించాము అని అన్నారు. అలాగే మహిళల కీ ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్ అలాగే గ్యాస్ సిలిండర్ 500 వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నాము అని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ లో ఒక విప్లమా విప్లవాత్మక మార్పు తీసుకువచ్చిన మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని అన్నారు.. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి....

## నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 07. ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. ఇటీవల మరణించిన మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు కొట్టె ప్రసాద్ కుటుంబానికి ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఎస్ బి ఐ లైఫ్ భీమా సంస్థ జారీ చేసిన రూ 2.00 లక్షల చెక్కును రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న ఈ బీమా పథకాలలో పారిశుద్ధ్య కార్మికులు , ఆర్ పి లు ప్రతి ఒక్కరూచేరాలని అన్నారు. దురదృష్టవశాత్తు వ్యక్తి దూరమయినప్పటికీ బీమా సొమ్ము ఆదుకుంటుందని అన్నారు. మరణించిన పారిశుద్ధ్య కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ఈ సంధర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రవీందర్ సింగ్ , బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ భీమా పథకం ప్రయోజనాలను వివరించారు . ఏడాదికి రూ 436 చెల్లిస్తే రూ 2 లక్షల భీమా తో పాటు మరో రూ 20 అదనంగా చెల్లిస్తే రూ 2 లక్షల ప్రమాద బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి ,సిబ్బంది వసుధ, శంకర్ , పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు , మంథని లింగయ్య , రాయమల్లు , రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు పౌర స్పందన లో ఫీడ్ బ్యాక్ ఎక్కువ మంది ఇవ్వాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కోరారు. ఈ మేరకు మెప్మా ఆర్ పి లతో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో పౌర స్పందనకు కూడా మార్కులు కేటాయించినందున, ఎక్కువ మంది ఫీడ్ బ్యాక్ ఇస్తే మార్కులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. ఆన్ లైన్ లో ఫీడ్ బ్యాక్ నమోదు చేయడానికి మరో నాలుగు రోజులు గడువు ఉన్నందున స్వశక్తి మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పి లు పాల్గొన్నారు.



## అనారోగ్య పరిస్థితులు బాధపడుతున్న దివ్యాంగుడు



పొదిలి (జనం రిపోర్టర్) : 25 సంవత్సరాలుగా పొదిలి గునుపూడి సత్రంలో నివసిస్తూ ఐదు రోజుల క్రితం వచ్చిన వర్షానికి కళ్ళు సరిగా కనపడక జారీ పడి ప్రస్తుతానికి బెడ్ మీద ఉన్న నరసింహ అనే ఒక యాచకుడు ని మానవత సమస్త వారి విజ్ఞప్తి మేరకు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవ సమితి వృద్ధాశ్రమంలో చేర్చుకోవడం జరిగింది ఇతని పరిస్థితి చాలా విషమంగా ఉంది ఆస్తమా మరియు కింద పడ్డ కారణంగా మోకాలు నడుము విపరీతంగా నొప్పి ఉండి వాచి ఉంది దీనితోపాటు చలి జ్వరం ఇతర అనారోగ్య పరిస్థితులలో ఉన్నాడు కనుక ఇతనికి ఈరోజు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఫౌండర్ నరసింహారావు గారు సమితి సభ్యులు మరియు దాత అయినా డాక్టర్ ఎస్.కె కరీముల్లాను పిలిపించి వైద్య పరీక్షలు నిర్వహించి తదుపరి మందులు వాడడం జరిగింది ఇతనే వైద్యానికి గవర్నమెంట్ హాస్పిటల్ లో చూపించడానికి ఆధార్ కార్డు గానీ రైస్ కార్డు గాని ఇతను దివ్యాంగుడు కనుక మెడికల్ సర్టిఫికెట్ గాని లేదు కనుక ఇతని వైద్య ఖర్చు నిమిత్తం దాతలు ముందుకు వచ్చి స్వయంగా అతనిని పరిశీలించి మందులకి మీ వంతు సహాయం చేయగలరని ఫౌండర్ నరసింహారావు తెలియజేయడం జరిగింది.

## కేంద్రం షాక్.. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంపు



వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం షాకిచ్చింది. చాలా రోజులుగా నిలకడగా ఉన్న పెట్రోల్ ధరలను మళ్లీ పెంచింది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని 2 రూపాయలు పెంచింది. ఈ పెంపు దేశవ్యాప్తంగా అమలులోకి రానుంది. వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం షాకిచ్చింది. చాలా రోజులుగా నిలకడగా ఉన్న పెట్రోల్ ధరలను మళ్లీ పెంచింది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని 2 రూపాయలు పెంచింది. ఈ పెంపు దేశవ్యాప్తంగా అమలులోకి రానుంది.ప్రస్తుతం హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.10.7.66, డీజిల్ ధర రూ.95.82గా ఉంది. ఎక్సైజ్ డ్యూటీ పెరగడంతో లీటర్ పెట్రోల్ ధర రూ.109.66, డీజిల్ ధర రూ.97.82కు చేరనుంది. ఇక విజయవాడలో లీటర్ పెట్రోల్ ధర రూ.109.76, డీజిల్ ధర రూ.97.51గా ఉంది. పెరిగిన ఎక్సైజ్ డ్యూటీతో పెట్రోల్ ధర రూ.111.76, డీజిల్ ధర రూ.99.51 కానుంది.మరోవైపు అమెరికా -చైనా ట్రేడ్ వార్, ఆర్థిక మాంద్యం భయాలు, ఒపెక్ ప్లస్ ఉత్పత్తి పెంపు వంటి అంతర్జాతీయ ఆర్థిక భయాల నేపథ్యంలో కొంతకాలంగా క్రూడాయిల్ ధరలు భారీగా పతనం అవుతున్నాయి. వారం వ్యవధిలోనే సుమారు 10 డాలర్ల వరకు తగ్గి.. ఇప్పుడు మూడేళ్ల కనిష్ట సాయికి చేరింది. అయినప్పటికీ దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి తగ్గింపు జరగలేదు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల తగ్గింపు నేపథ్యంలో ఇప్పటికైనా పెట్రోల్ ధరలు తగ్గుతాయేమోనని ఎదురుచూస్తున్న సామాన్యులపై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ పెంపు పేరుతో షాకిచ్చింది. పెట్రోల్, డీజిల్‌పై రూ.2ను పెంచింది.

## టీ20ల్లో కోహ్లీ సంచలనం.. తొలి భారత క్రికెటర్‌గా రికార్డు



భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ టీ20ల్లో సంచలనం సృష్టించాడు. వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన విరాట్ ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 13 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు.: భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ () టీ20ల్లో సంచలనం సృష్టించాడు. వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన విరాట్ ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 13 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. ఈ విధ్వంసక బ్యాటర్ 386 ఇన్నింగ్స్‌ల్లోనే 13 వేల క్లబ్‌లో చేరాడు. ఈ మైలురాయికి చేరుకున్న తొలి భారత ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడీ మాజీ సారథి. ఐపీఎల్ 18వ సీజన్‌లో రెచ్చిపోయి ఆడుతున్న ఈ ఆర్సీబీ ఓపెనర్ ముంబై ఇండియన్స్‌పై అర్ధ శతకం బాది ఈ ఫీట్ సాధించాడు.పొట్టి క్రికెట్‌లో తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 13 వేల పరుగులు పూర్తి చేసుకున్న ఆటగాళ్లు వెస్టిండీస్ లెజెండ్ క్రిస్ గేల్( ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. యూనివర్సల్ బాస్ అయిన గేల్ కేవలం 381 ఇన్నింగ్స్‌ల్లోనే టీ20ల్లో 13, 000 రన్స్ బాదేశాడు.

## ఈ నెల 8 నుంచి నాంపల్లిలో పుస్తక ప్రదర్శన.. ఒక్కో బుక్‌పై 60 శాతం డిస్కౌంట్!

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం ప్రచురించిన గ్రంథాలను ప్రత్యేక రాయితీతో విక్రయించడానికి పుస్తక ప్రదర్శనను నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 7: సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం ప్రచురించిన గ్రంథాలను ప్రత్యేక రాయితీతో విక్రయించడానికి పుస్తక ప్రదర్శనను నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నాంపల్లి ప్రాంగణంలో గల పుస్తక విక్రయ కేంద్రంలో ఈ పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇది తెరిచి ఉంటుందని వెల్లడించారు.ఈ పుస్తక ప్రదర్శలో ప్రతి పుస్తకంపై 60 శాతం వరకు రాయితీ ఇవ్వనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. ప్రాచీన గ్రంథాలు, సాహిత్యం, నిఘంటువులు, సంగీత, నృత్య గ్రంథాలు, భారత, భాగవతాలు, ప్రబంధాలు, పురాణాలు, పంచకావ్యాలు, ఇతిహాసాలు, చరిత్ర గ్రంథాలు, పోటీ పరీక్షల పుస్తకాలు తగ్గింపు ధరలలో విక్రయానికి సిద్ధంగా ఉంటాయని, సాహితీవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు, భాషా ప్రియులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# బాలికల సాధికారత మిషన్ 2025 మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్.....






రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 07. రాబోయే బాలికల ఎంపవర్‌మెంట్ మిషన్ 2025 లో భాగంగా, జ్యోతినగర్లోని పిటిఎస్, కాకతీయ ఫంక్షన్ హాల్‌లో 2025 ఏప్రిల్ 7 న సమగ్ర వైద్య తనిఖీలను నిర్వహించారు. స్క్రీనింగ్ ప్రక్రియలో నాలుగు మండలాల నుండి మొత్తం 194 మంది బాలికలు



పాల్గొన్నారు. మూల్యాంకనాల ఆధారంగా, 2025 మే నెలలో షెడ్యూల్ చేయబడిన 28 రోజుల నివాస వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి 120 మంది బాలికలు ఎంపిక చేయబడతారు.ఇది ఒక ప్రకాశవంతమైన భవిష్యత్తు కోసం వారిని శక్తివంతం చేయడానికి, విద్యావంతులను చేయడానికి,సిద్ధం చేయడానికి రూపొందించిన పరివర్తన ప్రయాణం. ఈ చొరవ విశ్వాసాన్ని పెంపొందించడానికి, సమీప వర్గాల నుండి వచ్చిన యువతులకు అవకాశాలను సృష్టించడానికి ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. బాలికల ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్) 2018 లో ఎన్‌టిపిసి వింధ్యచల్, రిహ్యాండ్, సింగ్రాలిలో ప్రారంభించబడింది, రత్నం దాని అద్భుతమైన విజయం కారణంగా త్వరగా మూమెంట్ అందుకుంది, వివిధ ఎన్‌టిపిసి స్థానాల్లో విస్తరించింది. ఎన్‌టిపిసి రామగుండం తన మొదటి రత్నం వర్క్‌షాప్‌ను 2019 లో నిర్వహించింది, ఇది యువతులను శక్తివంతం చేయడానికి మరియు వారి ఆకాంక్షలను పెంపొందించడానికి అచంచలమైన నిబద్ధతకు నాంది పలికింది. 2025 లో, ఈ రూపాంతర 28 రోజుల నివాస కార్యక్రమానికి పొరుగు ప్రభుత్వ పాఠశాలల నుండి 120 మంది బాలికలను ఎంపిక చేస్తారు. ప్రతి రోజు మనస్సు, శరీరం రెండింటినీ చైతన్యం నింపడానికి యోగా సెషన్లతో ప్రారంభమవుతుంది, తరువాత పోషకమైన భోజనం. పాఠ్యాంశాల్లో ఇంగ్లీష్, వ్యాకరణం, కంప్యూటర్ అక్షరాస్యత, గణితం, విజ్ఞాన శాస్త్రం, జీవిత నైపుణ్యాలు, నృత్యం, కరాటే మరియు వివిధ సహ-పాఠ్య కార్యకలాపాలు ఉన్నాయి, ఇది సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారిస్తుంది.

## ఎన్‌టిపిసి రామగుండం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని 2025 పురస్కరించుకొని లో హెల్త్ వాక్ అండ్ వెల్నెస్ సెషన్లతో నిర్వహణ...




రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 07. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2025, ధన్వంతారి హాస్పిటల్, ఎన్‌టిపిసి రామగుండం టౌన్‌షిప్‌లో ఒక శక్తివంతమైన ఆరోగ్య నడకను నిర్వహించింది, ఇది ఉద్యోగులు, వారి కుటుంబాలలో సమగ్ర




శ్రేయస్సును ప్రోత్సహించే లక్ష్యంతో. ఈ కార్యక్రమాన్ని శ్రీ చందన్ కుమార్ సమంత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి),




ప్రారంభించారు. రాఖి సమంత, అధ్యక్షుడు, దీపతి మహిళా సమితి (డిఎంఎస్).ఈ సందర్భం యొక్క ప్రాముఖ్యతను జోడించడం జనరల్ మేనేజర్లు, విభాగాల అధిపతులు, చీఫ్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ ఐ.ఆర్. లాహ్రి, యూనియన్ సభ్యులు, ప్రతినిధులు, డిఎంఎస్ సభ్యులు, అహవహాన్ వెల్నెస్ కమిటీ పాల్గొన్నారు.హెల్త్ వాక్‌ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేరణాత్మక చిరునామాతో ఫ్లాగ్ చేశారు, అతను లోపలి నుండి మార్పును ప్రారంభించాల్సిన అవసరాన్ని వివరించారు , ముఖ్యంగా డిజిటల్ స్క్రీన్ సమయాన్ని తగ్గించడంలో-నేటి వేగవంతమైన ప్రపంచంలో ఒత్తిడి, నిద్ర సంబంధిత సవాళ్లకు పెరుగుతున్నది.నడక తరువాత,బి ఎం ఐ చెక్-అప్ క్యాంప్, ఇంటరాక్టివ్ హెల్త్ అవేర్‌నెస్ సెషన్ల శ్రేణి నిర్వహించబడ్డాయి. డాక్టర్ లక్ష్మీవాని, సీనియర్ గైనకాలజిస్ట్ (ఇమా, రామగుండం),డాక్టర్ దివ్య సాయి, డైటీషియన్ (అపోలో రీచ్ హాస్పిటల్, కరీంనగర్) తో సహా ప్రఖ్యాత వక్తలు పోషణ, జీవనశైలి మార్పులు, నివారణ ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతపై అంతర్దృష్టి చర్చలు జరిపారు. వారి నిపుణుల మార్గదర్శకత్వం ఆరోగ్యకరమైన నిత్యకృత్యాలను అవలంబించడానికి మరియు దీర్ఘకాలిక ఆరోగ్యం వైపు చురుకైన చర్యలు తీసుకోవడానికి హాజరైనవారికి ప్రేరణనిచ్చింది.ఈ సంఘటన సమాజ ఆరోగ్యం, అవగాహన, నివారణ సంరక్షణ యొక్క బలమైన సందేశాన్ని విజయవంతంగా ప్రోత్సహించింది, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన సమాజాన్ని ప్రోత్సహించడానికి ఎన్టీపీసీ యొక్క నిబద్ధతతో అనుసంధానించబడింది.

## కప్పూర్ ఇండస్ట్రియల్ ఏరియాలో వే బ్రిడ్జిపై మంటలు..



ఓ పారిశ్రామిక వాడ లోని వే బ్రిడ్జి పై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. పై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దాంతో హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు.కర్ణాటక రాష్ట్రం కలబురగిలోని కప్పూర్ పారిశ్రామిక వాడలో ఈ ప్రమాదం జరిగింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. కాగా వే బ్రిడ్జిపై మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

## 'రాజీవ్ యువ వికాసం' పొందేదెలా..?




నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకోవాలంటే రూ. 2 లక్షలకు మించి ఆదాయం మించి ఉండరాదు. నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకోవాలంటే రూ. 2 లక్షలకు మించి ఆదాయం మించి ఉండరాదు.దీంతో తెల్ల రేషన్ కార్డులు లేని వారికి ఆదాయ ధ్రువీకరణ పత్రం పొందేందుకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు రాజీవ్ యువ వికాసం పథకానికి 29,901 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు అర్హులకు రేషన్ కార్డులు అందకపోవడంతో రాజీవ్ యువ వికాసం పథకాలు పొందాలంటే ఇబ్బందికరంగా మారుతున్నది.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

మంగళవారం - 08 - ఏప్రిల్ - 2025




## అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'.. తెలుగు టీజర్ చూశారా?

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్.. ఇప్పుడు గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. రీసెంట్ గా పట్టుదల సినిమాతో థియేటర్లలో సందడి చేసిన ఆయన.. అనుకున్నంత స్థాయిలో హిట్ అందుకోలేకపోయారు. దీంతో ఇప్పుడు గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీపై భారీ హోప్స్ పెట్టుకున్నారు. / టాలీవుడ్ బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించిన ఆ సినిమాకు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించారు. సీనియర్ హీరోయిన్ త్రిష ఫిమేల్ లీడ్ రోల్ పోషించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తవ్వగా.. ఏప్రిల్ 10న తెలుగు, తమిళ, హిందీలో రిలీజ్ కానుందీ మూవీ. అయితే సంక్రాంతికి సినిమా రిలీజ్ అవ్వాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు మేకర్స్ సమ్మర్ స్పెషల్ గా రిలీజ్ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన మేకర్స్.. సినిమా నుంచి టీజర్ తోపాటు సాంగ్స్ ను విడుదల చేశారు. రీసెంట్ గా తమిళ మూవీ వెర్షన్ ట్రైలర్ ను కూడా తీసుకొచ్చారు మేకర్స్. ఇప్పుడు తాజాగా తెలుగు ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ట్రెండింగ్ మ్యూజిక్ తో గ్లింప్స్ స్టార్ట్ అవ్వగా.. అజిత్ క్రేజీగా కనిపించారు. ఆ తర్వాత వివిధ లుక్స్ లో ఆయన సందడి చేశారు. సినిమాలో విభిన్న పాత్రల్లో ఆయన కనిపించనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. త్రిష ఎవర్ గ్రీన్ గా ఉండగా.. క్యాస్టింగ్ మాత్రం భారీగా ఉందనే చెప్పాలి. అసలు విషయమేంటంటే ట్రైలర్ లో అజిత్ డైలాగ్స్ కొన్ని ఆకట్టుకుంటున్నాయి. 'చేతులు ఉంటాయి.. ముక్కు ఉంటుంది.. కళ్లు ఉంటాయి.. కానీ ఊపిరే..' 'హింస నా కొడుకు కోసం వదిలిపెట్టా.. కానీ నా కొడుక్కే కష్టం వస్తే ఊరుకోను' అంటూ చెప్పిన అజిత్ డైలాగ్స్ కొన్ని క్రేజీగా ఉన్నాయి. అయితే ప్రస్తుతం ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కానీ ట్రైలర్ చూస్తుంటే రొటీన్ కమర్షియల్ యాంగిల్ కనిపిస్తుందని నెటిజన్లు చెబుతున్నారు. రెగ్యులర్ యాక్షన్ డోస్ అని అంటున్నారు. అక్కడకక్కడ యాక్షన్ సీన్స్ ఓకే కానీ ఓవరాల్ గా అంతగా లేదని కామెంట్లు పెడుతున్నారు. ట్రైలర్ లో వచ్చిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా ఓల్డ్ ఫార్మాట్ లో ఉందని అంటున్నారు. మరి గుడ్ బ్యాడ్ అగ్లీ తెలుగులో ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# సినిమా చిత్రం

## మంగళవారం2 లో జానర్ ఏంటంటే..



ఆర్ఎక్స్ 100 సిని మాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి మొదటి సినిమా తోనే బ్లాక్ బస్టర్ అందుకున్నాడు డైరెక్టర్ అజయ్ భూపతి. ఆ సినిమాతో డైరెక్టర్ గా అజయ్ భూపతి తనకంటూ ప్రత్యేకతను సంపా దించుకున్నాడు. ఆర్ఎక్స్100 తర్వాత చేసిన హాసముద్రం సినిమా భారీ అంచనాలతో వచ్చి నిరాశ పరిచినప్పటికీ ఆ తర్వాత మరోసారి తన మొదటి హీరోయిన్ పాయల్ తో చేసిన మంగళవారం సినిమాతో మళ్లీ హిట్ అందు కున్నాడు. / మంగళవారం సినిమా కమర్షియల్ గా సూపర్ హిట్ అయిందని చెప్పలేం కానీ నిర్మాతలను లాభాల్లోకి మాత్రం తెచ్చింది. డైరెక్టర్ గా అజయ్ భూపతికి, హీరోయిన్ గా పాయల్ కు కూడా మంగళవారం సినిమా మంచి పేరును తెచ్చి పెట్టింది. ఈ సినిమాకు సీక్వెల్ గా మంగళ వారం2 ఉంటుందని ఆ సినిమా టైమ్ లోనే డైరెక్టర్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం2 టాలీవుడ్ లోని మోస్ట్ అవె యిటింగ్ సీక్వెల్స్ లిస్ట్ లో చేరింది. అయితే మంగళవారం సినిమాకు సీక్వెల్ చేయడానికి కుదరదు అందుకే ఆ సినిమాకు ప్రీక్వెల్ చేస్తు_న్నారు. ఆల్రెడీ కథ అక్కడితో ఎండ్ అయింది కాబట్టి దానికి ప్రీక్వెల్ అయితే కథ చెప్పడానికి కూడా బావుంటుందని అజయ్ భూపతి భావిస్తు న్నాడు. ఆల్రెడీ అజయ్ భూపతి మంగళ వారం2కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశాడని, త్వరలోనే షూటింగ్ ను కూడా మొదలు పెట్టనున్నాడని తెలుస్తోంది. ఈ ప్రీక్వెల్ పై మంచి బజ్ ఉన్న కారణంగా బాలీవుడ్ లోని ఓ పెద్ద నిర్మాణ సంస్థ కూడా ఇందులో భాగం కానుందని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాపై ఓ ఇంట్రెస్టింగ్ అప్డేట్ సోషల్ మీడియాలో ప్రచారం అవుతుంది. మంగళవారం సినిమా సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ గా రూపొందిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం2 కూడా అదే జానర్ లో ఉంటుందని అందరూ అను కు న్నారు. కానీ మంగళ వారం2 సిని మాలో హార్రర్ ఎలిమెంట్స్ తో పాటూ సినిమాకు డివోషనల్ టచ్ ఇవ్వనున్నాడట డైరెక్టర్ అజయ్ భూపతి. త్వరలోనే చిత్ర యూ నిట్ నుంచి మంగళవారం2 కు సంబంధించి అధికారిక ప్రకటన రానుంది.



## రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!

స్వర్గంలో %-%రంభ- ఊర్వశి- మేనక%-%లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. / భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ధ కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత %-%బ్రైడ్స్ టుడే%-% కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

## జాక్ సెన్సార్ ఫినిష్.. గెట్ రెడీ!



టాలీవుడ్ యూత్ ఫేవరేట్ హీరో సిద్ధు జొన్నలగడ్డ ఈసారి స్పై యాక్షన్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 'డిజే టిల్లు' లాంటి హిట్స్ తర్వాత వచ్చిన హైప్‌ను 'టిల్లు స్క్వేర్' తో డబుల్ చేసిన సిద్ధు.. ఇప్పుడు 'జాక్' అనే మరో క్రేజీ కథతో స్క్రీన్ మీద సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటికే టీజర్, ట్రైలర్‌లతో ఆకట్టుకుంది. ఇప్పుడు ప్రమోషన్స్ ఊపు మీద ఉన్నాయి. ఈ సినిమాలో బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా యాక్షన్‌తో పాటు ఫన్‌ను మిక్స్ చేస్తూ కొత్తగా అనిపిస్తోంది. ముఖ్యంగా సిద్ధు అందించిన ఎంటర్టైన్మెంట్‌కు అందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్నారు. తాజాగా మేకర్స్ రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సిద్ధు స్టైల్, యాక్షన్ టచ్‌తో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోయింది. ఇదిలా ఉండగా, 'జాక్' మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. సెన్సార్ బోర్డ్ ఈ చిత్రానికి %ఖ/ూ% సర్టిఫికెట్ మంజూరు చేసింది. అంటే కుటుంబ సమేతంగా చూసే సినిమాగా భావించొచ్చు. సినిమాలో యాక్షన్, స్పై థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉన్నా, అవన్నీ కూడా ఓ లిమిట్‌లోనే ఉండటంతో బోర్డు ఈ సర్టిఫికేట్ ఇచ్చింది. అందులోనూ సిద్ధు పాత్ర ఓ ప్రైవేట్ స్పై ఏజెంట్‌గా ఉండటంతో.. మిషన్ బటర్‌ఫ్లై పేరుతో జరిగే కథనానికి సంబంధించిన కంటెంట్ హైలెట్ అయినట్లు సమాచారం. సెన్సార్ పూర్తయిన నేపథ్యంలో సినిమాకు సంబంధించిన రన్‌టైమ్ వివరాలు కూడా బయటకు వచ్చాయి. మొత్తం సినిమా నిడివి 2 గంటల 10 నిమిషాలుగా ఫిక్స్ చేశారు. కథ వేగంగా నడిచేలా కథానాయిక పాత్ర, టెర్రరిస్ట్ మిషన్, స్పై ఎలిమెంట్స్ అన్నింటినీ కాంపాక్ట్‌గా ప్లాన్ చేశారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ నిడివి కమర్షియల్ థ్రిల్లర్స్‌కు పర్ఫెక్ట్ లెంగ్త్ అని చెప్పొచ్చు. మధ్యలో ల్యాగ్ లేకుండా రన్ అవుతుందని టాక్. ట్రైలర్ ద్వారా.. ఈ సినిమా యాక్షన్‌తో పాటు కామెడీ పాయింట్లతోనూ నడవనుందని క్లారిటీ వచ్చేసింది. ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో కనిపిస్తుండగా, సిద్ధు ఆయనతో ఫన్ డైలాగ్ లు పంచుకోవడం మరో హైలైట్ కానుంది. విలన్లను బురుడి కొట్టించేలా మారువేషాల్లో చేసే మిషన్ బటర్‌ఫ్లై ఆపరేషన్, సరచినట్టు దా రొమాన్స్ కలిసిపోయి కథను ఆసక్తికరంగా మలకనిపిస్తోంది. ముఖ్యంగా ట్రైలర్ చివర్లో చూపించిన యాక్షన్ షాట్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఇప్పటికే సిద్ధు క్రేజ్‌ను బట్టి సినిమా ఓపెనింగ్స్ స్ట్రాంగా గా ఉండే అవకాశం ఉంది. ఇప్పుడు సెన్సార్ పూర్తి కావడం, క్లియర్ రన్ టైమ్ రావడం, అఫీషియల్‌గా రిలీజ్ కౌంట్‌డౌన్ మొదలయ్యింది. ఏప్రిల్ 10న 'జాక్' థియేటర్లలో విడుదల కానుంది. సిద్ధు ఈసారి ఎంతవరకు అలరిస్తాడో, 'జాక్' బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో విజయం అందుకుంటుందో చూడాల్సిందే.

## ఈ వారం 5 ఇండస్ట్రీల నుంచి 5 సినిమాలు.. విజేతగా నిలిచేదెవరు?

సమ్మర్ మొదలైందంటే సినీ ఇండస్ట్రీకి పండగే. పిల్లలకు సెలవులుంటాయి కాబట్టి ఆడియన్స్ ఫ్యామిలీలతో సినిమాలకు వస్తారని భావిస్తూ తమ సినిమాలను రిలీజ్ చేస్తుంటారు దర్శకనిర్మాతలు. అయితే ప్రతీసారీ సమ్మర్ లో పెద్ద సినిమాలు ఎక్కువగా రిలీజవుతుంటాయి. ప్రతీ ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది భారీ సినిమాలు పెద్ద మొత్తంలో రిలీజ్ అవడం లేదు. / ఏప్రిల్ ఫస్ట్ వీక్ లో మొత్తం చిన్న సినిమాలే రిలీజయ్యాయి. గత వారం రిలీజుల్లో ఒక్క పెద్ద హీరో సినిమా కూడా లేదు. అయితే ఈ వారం ఆ లోటు తీరేలా పలు స్టార్ హీరోల సినిమాలు రిలీజ్ కు రెడీ అయ్యాయి. ఐదు భాషల నుంచి ఐదు సినిమాలు ఏప్రిల్ 10న క్లాష్ అవుతున్నాయి. మరి ఆ సినిమాలేంటి? వాటికి సంబంధించిన వివరాలేంటో తెలుసుకుందాం. గుడ్ బ్యాడ్ అగ్లీ: అజిత్, త్రిష హీరోహీరోయిన్లుగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా ఏప్రిల్ 10న రిలీజ్ కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా ఆపదలో ఉన్న కొడుకుని సేవ్ చేయడానికి రిటైర్డ్ గ్యాంగ్‌స్టర్ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడనే పాయింట్ తో తెరకెక్కింది. యాక్షన్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన



ఈ సినిమా తెలుగులో కూడా రిలీజవుతోంది. జాట్: బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ హీరోగా టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా జాట్. రెజీనా, సయామీ ఖేర్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. తీర ప్రాంతంలో ఉంటూ అక్కడి ప్రజల్ని శాసించే విలన్ కు హీరో ఎలా బుద్ధి చెప్పాడనే నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా కూడా తెలుగులో రిలీజ్ అవుతోంది. జాక్: టిల్లూ స్క్వేర్ బ్లాక్ బస్టర్ తర్వాత సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వస్తోన్న సినిమా జాక్. ఏప్రిల్ 10వ తేదీన రిలీజ్ కానున్న ఈ సినిమాలో బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటిస్తోంది. %యూశ్రీంశీ =ఘుం% - నాని ఇంట్రో సీన్ లీక్.. అసలు విషయమేంటంటే అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి: యాంకర్ ప్రదీప్ హీరోగా చేస్తున్న రెండో సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. దీపిక పిల్లి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు నితిన్- భరత్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 11న ఈ సినిమా రిలీజ్ కానుంది. కౌసల్య తనయ రాఘవ: రాజేష్, శ్రావణి శెట్టి జంటగా స్వామి పట్నాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన కౌసల్య తనయ రాఘవ. ఏప్రిల్ 11న రిలీజ్ కానున్న ఈ సినిమా రాముడు, రావణుడు కాన్సెప్ట్ తో తెరకెక్కిందని సినిమాకు అదే మెయిన్ హైలైట్ గా నిలవనుందని యూనిట్ వర్గాలు ముందు నుంచి చెప్పుకొస్తున్నాయి. వీటితో పాటూ మలయాళంలో మమ్ముట్టి హీరోగా డినో డెన్నిస్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ బజూక ఏప్రిల్ 10న రిలీజ్ కానుండగా, గురుప్రీత్- గిప్పీ గ్రేవాల్ లీడ్ రోల్స్ లో రూపొందిన అకాల్ సినిమా ఏప్రిల్ 10వ వ తేదీన పంజాబీ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. బాలీవుడ్ నుంచి మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన పూలే సినిమా ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మరి ఇన్ని సినిమాల్లో బాక్సాఫీస్ వద్ద ఏయే సినిమాలు గట్టెక్కుతాయో చూడాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com